

# పరిధి

అలవాటు ప్రకారం ప్రశాంతికి నాల్గింటికే మెలకువ వచ్చేసింది.

కంగారుగా లేవబోయి ఆ రోజు ఆదివారమని గుర్తుకొచ్చి "అమ్మయ్య ఇవ్వాళ కాస్త ఆలస్యంగా లేవచ్చు. ఆఫీసులు లేవు కదా" అనుకొని మళ్ళీ దుప్పటి కప్పుకుని పడుకుంది.

పడుకున్నదన్నమాటేగాని నిద్రపట్టలేదు. ఉతకాల్సిన బట్టలు, చెయ్యాల్సిన పనులు, తోమవలసిన గిన్నెలు కళ్ళముందు గిరగిరా తిరుగుతున్నాయి.

## జన్మదిన సంచిక

ఆదివారం కదా అందరం కలిసి భోజనం చెయ్యొచ్చు. ఏమైనా స్పెషల్ చెయ్యాలి. ఏం చేస్తే బాగుంటుంది. బాబిగాడికి చాక్లెట్లు తప్ప ఇంట్లో చేసినవేవీ అక్కరలేదు.

ఆయనకు ఆవడలంటే ఇష్టం. అవి చేయడానికెంత కష్టమో! గ్రైండర్‌లో రుబ్బితే బాగోవు... ఇలా ఆలోచనలు వంటింటి చుట్టూ కుటుంబం చుట్టూ తిరుగుతుంటే ఒక్క క్షణం ప్రశాంతికి తనమీదే తనకు చిరాకు వేసింది. ఛీ... ఎప్పుడూ ఇలాంటి ఆలోచనలేనా... ఈ ఇంటి పరిధి దాటి నా ఆలోచనలు పోవా...

ఇంటిలో కునుకు పట్టినట్లుంది.

తలుపు కొట్టిన శబ్దం. ఏదో కల. అందమైన కలలాగే వుంది. మధ్యలో చెదిరిపోయింది. మళ్ళీ శబ్దం... "టక్... టక్... టక్" గడియారం ఆరుగంటలని సూచిస్తోంది. పాలవాడు వచ్చి వెళ్ళిపోయాడో ఏమో కర్మ... బండ నిద్ర పోయాను.

తలుపు తీసిన ప్రశాంతి ఆశ్చర్యంతో, ఆనందంతో "మీరా" అంది. రండి రండి అంటూ ఎంతో గౌరవ మర్యాదలతో లోనికి ఆహ్వానించింది. ఏదో అద్భుతంగా అనిపించింది. ఆ వచ్చినామె మాట్లాడలేదు. లోనికి రాలేదు. "రండి" అంది మళ్ళీ ప్రేమగా. "నన్ను మీరెరుగరు. నేను మీ బంధువు ఎవరిలాగా అయినా ఉన్నానేమో అందుకే తెలిసినట్లుగా పిలుస్తున్నారు" అంది.

ప్రశాంతి మొహంలో చిరునవ్వు తొలగలేదు. నిజమే. మీరు మా అమ్మ పోలికతో ఉన్నారు. చూడగానే ఎంతో ఆనందం వేసింది. తరువాత మీరెవరో నాకు తెలీదని తెలిసింది. అయినా ఫరవాలేదు. రండి కూర్చోండి. కాఫీ తాగినాక మీరు వచ్చిన పనేమిటో చెబుదురుగాని.

ఆమె లోనికి రావడానికి ఇంకా సంశయిస్తూనే వుంది.

బాబిగాడు లేచినట్లుంది "మమ్మీ... మమ్మీ..." అంటున్నాడు.

"శాంతి ఎవరితోనో పొద్దున్నే వాకిట్లో బాతాఖానీ మొదలు పెట్టావ్? అంటూ రమేష్ వస్తాయిస్తున్నాడు.



# పోటీలో బహుమతి కోసం ఎన్నికయిన కథ

ప్రశాంతి లోనికి వెళ్ళింది. "ఎవరోనండి. మన తెలుగావిడే. ఎంత కళగా వుందనుకున్నారు. లక్ష్మీదేవి చీర వేషం వేసుకొచ్చినట్లు వుంది. ఎంత నిదానమో, ఎంత మంచితనమో... రమేష్ నవ్వాడు. "నీ మొహం. మోసగాళ్ళంతా అమాయకంగానే కన్పిస్తారు.

"మీకెప్పుడూ అనుమానమే. దేవుడొచ్చినా నమ్మరు.

"సరే ఇంతకూ ఎందుకొచ్చినట్లుట!"

"ఇంకా చెప్పలేదు."

"వెళ్ళు. కావాలంటే పదో ఇరవయ్యో దానం చెయ్. అంతేగాని లేనిపోని సమస్యల్ని నెత్తిన వేసుకోకు. చప్పున పంపించెయ్."

ప్రశాంతి కాఫీ తీసుకువచ్చి ఆమెకు ఇచ్చింది. తాగమని రెండుసార్లు చెప్పినా ఆమె మొహమాటంగా అలా కూర్చునేవుంది.

రమేష్ చిరచిర లాడుతున్నాడు.

బలే బాగుంది. ఈవిడ వరస. ఎందుకొచ్చిందో చెప్పదు. నోరు విప్పదు. ఏదైనా పెద్ద ప్రోగ్రామే పెట్టుకొచ్చిందేమో. ఇంకొకరైతే ఎడాపెడా నాల్గు అనేవాడే. కానీ ప్రశాంతి చెప్పినట్లు ఆవిడ మొహం చూస్తుంటే నోరు పెగలటంలేదు. ఏదో చెప్పలేని కళాకాంతి ప్రత్యేకంగా ఆమెలో ఉన్నాయి. వెలా వెలాగా వెలిసిన మాసినట్లు వున్నా ఆ వస్త్రధారణ వింతగావుంది. కచ్చాపోసి కట్టుకుని పెద్ద ముత్తయిదులా వున్న ఆమెను ఆప్యాయంగా పలకరించాలనే అన్పిస్తోంది. దగా, మోసం చేసే బాపతులాగా అన్పించటం లేదు.

ప్రశాంతి అడగ్గా అడగ్గా ఆమె నోరు విప్పింది. "మా విశాఖ జిల్లా. కొన్ని కారణాంతరాలవల్ల ఇలా రావల్సి వచ్చింది. ఈ బొంబాయి పట్టణంలో మా చెల్లెలు కొడుకున్నాడు. ఆ ఎడ్రసు పట్టుకుని మూణ్ణాళ్ళుగా తిరిగి నానా అవస్థలూ పడ్డాను. మీ ఇంటికి తగిలించివున్న పేరుచూసి ఆంధ్రావాళ్ళని తెలిసి తలుపుకొట్టాను. అంతేగాని మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. ఇంతసేపు ఇలా కూర్చున్నానంటే మీరెంతో ఆత్మీయంగా ఆహ్వానించారు. తన పేరు చెప్పడానికి ఆమె ఇష్టపడలేదు. అడగ్గా అడగ్గా 'సుందరి' అని చెప్పింది.

ప్రశాంతి ఎడ్రస్ కాగితం తీసుకుని రమేష్‌కిచ్చింది. 'అయ్యో' అన్నాడు రమేష్. ఏమిటన్నట్లు చూసింది. ఈయనకి ట్రాన్స్‌ఫర్ అయింది. మొన్ననే త్రివేండ్రం వెళ్ళిపోయారు.

ఆమె లేచి నుంచింది. "వస్తానమ్మా... పిల్లాపాపలతో చల్లగా వుండండి" మెల్లగా బయటకి నడిచింది.

ప్రశాంతి రమేష్ వంక చూసింది. రమేష్ మౌనం వహించాడు. "ఇప్పుడెలా. ఆవిడ ఎక్కడికి పోతుంది. చేతిలో సంచీలేదు. రెండో జత బట్టలుకూడా లేవు. భాషరాదు. యాచించడం రాదు. ప్రశాంతికి కడుపులో చెప్పలేని బాధ. తన తల్లే దిక్కులేకుండా వీధులవెంట అతి దయనీయంగా ఏకాకిలాగా సంచరిస్తున్నట్లు... ఏవేవో ఊహలు. ఏ చెట్టు కిందో, ఏ రోడ్డు మీదో ఆమె ఆకలి దాహానికి తట్టుకోలేక గిలగిల్లాడి మరణిస్తున్నట్లుగా గుండె నెవరో తడిబట్టను పిండినట్లుగా మెలిపెడుతున్నట్లుగా వర్ణనాతీతమైన వేదన... ప్రశాంతి ఒక్క అంగలో బయటికి ఉరికి— "పిన్నిగారూ రండి... ఇపుడెక్కడికి వెడతారు. భోజనంచేసి కాస్త విశ్రాంతి తీసుకుని వెళ్దురుగాని" అంటూ చెయ్యి పుచ్చుకొని బలవంతంగా తీసుకువచ్చింది.

సంబంధంలేని ఆత్మీయతకు ఆమె విస్తుపోతూ చేసేదిలేక ఆ రోజుకు అక్కడ వుండిపోయింది. అరగంటలో బాబిగాడు అలవాటైపోయి ఆవిడ వొళ్ళో ఊయలలూగటం మొదలు పెట్టాడు.

భార్యభర్తలేవో చిన్నచిన్నగా వాదించుకోవడం చెవులలో పడుతూనే వుంది. ఆవడలు వండటంలోను, అంట్లు గిన్నెలు తోమడంలోను అన్ని పనులలోను ప్రశాంతికి సాయం చేసింది.

ప్రశాంతికి ఎంతో సుఖంగా అన్పించింది. ఇలాంటి అత్తగారుంటే ఎంత బాగుండేది అనుకుంది. భోజనాల దగ్గర అలాగే అంది. రమేష్ నవ్వాడు. నీకు ఇలాంటి అత్తకాదు మా 'సిరు'వాళ్ళ అత్తలాంటి అత్త వుండాలి తిక్క కుదిరేది.



**బుద్ధిమంతుడు**

"ఇంకా పెళ్ళికాలేదా? ఎప్పుడు చేసుకుంటావ్?"

"బుద్ధిమంతుడు దొరికాక..."

"బుద్ధిమంతుడైతే పెళ్ళెందుకు చేసుకుంటాడు?"

—సిరిసిల్లా రషీద్ శిక్షక్ (దోస్కల్)

## ఈ కథలపోటీకి మీరే న్యాయనిర్ణేతలు

కథల పోటీ ప్రయిజ్‌ల విషయంలో ఈసారి సరికొత్త పద్ధతి అవలంబించాలని నిర్ణయించుకున్నాము.

కథల పోటీలో ఫైనల్‌గా వచ్చిన ఏడు కథలను వరసగా ప్రచురిస్తాము. ఈ కథలన్నీ చదివి ఒకటి, రెండు, మూడు, నాలుగు బహుమతులు, మరో మూడు కన్సొలేషన్ బహుమతులకు అర్హమైన కథలను మీరే ఎంపిక చేయండి. (చివరివారం ఇచ్చిన కూపన్‌ని ఉపయోగించుకుని మీ తీర్పు తెలియజెయ్యవచ్చు).

ఎక్కువమంది పాఠకులు తీసుకున్న నిర్ణయమే 'అంతిమ' తీర్పు అవుతుంది. ఫైనల్‌గా వచ్చిన కథల ప్రచురణ ఈ వారంనుంచే ఆరంభమవుతుంది. వరసగా చదివి మీ అభిప్రాయం తెలియజెయ్యగోర్తాము. (మా వరసక్రమాన్ని దృష్టిలో వుంచుకోవలసిన అవసరం లేదు).

వారం వారం కథలకు పేరు మాత్రమే ప్రచురిస్తాము. మీ తీర్పు తర్వాత బహుమతితోపాటు రచయిత వివరాలు ప్రచురిస్తాము.

మంచి కథలను ఎన్నుకోవడంలో సహకరించాలని పాఠకులకు విజ్ఞప్తి.

—ఎడిటర్





పేర్లు

"ఎన్ని మందులు వాడినా మా కవల పిల్లలు ఎత్తు పెరగడంలేదు. ఏదైనా వుపాయం చెప్పండి సార్"

"అయితే వీళ్ళ పేర్లు 'ధరలు' అని పెట్టుకోండి"—

—సిరిసిల్లా రశీద్ శ్రీకక్
(దోన్కల్)

"నాకేం తిక్కలేదు. కదండీ పిన్నిగారూ..." ఆమె ఏ మాటా విన్నట్లు వుండదు. ఒక జడ పదార్థమా లేక ఆవిడ ఆలోచనల్లో ఆవిడ వుందా...

భార్య భర్తలిద్దరూ కనుసైగలు చేసుకున్నారు.

ఆమెను మాటల్లో దింపింది ప్రశాంతి. నీరజ మా ఆడపడుచు. పాపం అత్తగారు కడుపు నిండా అన్నంకూడా పెట్టదు. ప్రతి పనికీ వంకలు పెట్టి కాల్చుకు తింటుందిట. కట్నం తేలేదని సతాయిస్తుందిట. రమేష్‌కి చెల్లెల్ని అత్తగారిమీద ఎంతో ఆగ్రహం వచ్చింది.

"ఆ ముసలిదాన్ని జుట్టు పట్టుకుని బయటకి ఈడ్చాలి" అన్నాడు.

ఆమె మొహంలో ఏదో భావం కదిలింది.

"ఇది సృష్టి రహస్యమేమో. కొందరు అత్తలను వేధిస్తుంటే కొందరు కోడళ్ళని రాచి రంపాన పెడతారు. ఆడవాళ్ళ మూలంగానే ఇల్లు నరకమైపోతుంది. ఇద్దరి మధ్యా ఆ మగవాడు ఎంత నలిగిపోతాడో గదా" అంది.

"అయితే పిన్నిగారు మీ సమస్యేమిటో నేను చెప్పనా? మీ కోడలు గయ్యాళి గంప... మిమ్మల్ని ఇంటినుంచి..." ఆపైన ఆమె వినదలుచుకోనట్లు లోపలికి వెళ్ళిపోయింది.

రమేష్ కల్పించుకున్నాడు. "ఒక పనిచేస్తే? మా నీరు అత్తగార్ని వీళ్ళ కోడలి ఇంటికి పంపిద్దాం. ఈమెను నీరు దగ్గరికి పంపిద్దాం సింపుల్ ఎక్స్చేంజ్.

"అత్తా, కోడలు, ఇల్లు, స్వార్థం... ఈ పరిధినుంచి భగవంతుడెందుకో నన్ను తప్పించాడు. ఇంకా ఏమైనా చెయ్యాలి. నా పరిధిని పెంచుకోవాలి అనే తపన ఎప్పటినుంచో వున్నా ఇప్పుడేదో కొత్త అవకాశం కోసం ఎదురుచూడాలనిపిస్తోంది" అంది.

రమేష్ " అమ్మో మీ పిన్నగారు అసాధ్యురాలే. తనకు కట్టుగుడ్డలేదు. నిలువనీడలేదు. ఆశలు మాత్రం చాలా పెద్దవే ఉన్నాయి"

"ఇలాంటి ఆదర్శవాదులు మాటల్లో సత్యం... నేతి బీరకాయలో నెయ్యి ఉన్నంత వుంటుంది" ప్రశాంతి అతని నోరు మూసింది.

మర్నాడు ఎనిమిదింటికే భోజనాలుచేసి టిఫిన్లు తీసుకుని ఆఫీసులకి బయలుదేరారు. బాబిగాడిని పాలబిస్కట్స్ మొదలైన సరంజామాని తీసుకుని అలవాటు ప్రకారం తాళం తీసుకుని బయలుదేరింది. ఆమెకూడా ఆ సమయానికి బయటకొచ్చి నిలబడింది. "పిన్నిగారు మీరు ఇంట్లోనే వుంటారా" అంది ప్రశాంతి.

ఆమె తల అడ్డంగా ఊపింది. "బాబును ఎక్కడ దింపుతారు" అంది. ఈ ప్రక్కవీధిలోనే క్రెష్‌వుంది. అక్కడ చిన్న పిల్లల్ని బాగా చూస్తారు. ఈ వీధిలో ఉద్యోగాలు చేసేవాళ్ళందరూ తమ పసివాళ్ళనక్కడే దింపుతారు. ప్రశాంతితోపాటు ఆమెకూడా నడిచింది.

క్రెష్ నడిపే ఆవిడ మరాఠీ మహిళ. లావుగా పొడుగ్గా వుంది. మాట కరుగ్గా వుంది. అక్కడ అన్ని భాషల పిల్లలూ ఉన్నారు. తెలుగు, తమిళ, కన్నడం, రాజస్థానీ, గుజరాతీ వారంతా తమ పిల్లల్ని అక్కడే దింపుతారు. అందరితో చక్కగా నవ్వుతూ మాట్లాడులోంది.

"మా పిన్నిగారు సాయంత్రం వరకు ఇక్కడ వుంటారు. ఫరవాలేదు కదా" అంది ప్రశాంతి.

ఉర్దూ, తెలుగు, మహారాష్ట్ర మూడు భాషలూ కలిపి "ఉంటే నాకేం నష్టం. ఉండనీ" అంది. ఆమె పేరు కరుణా పటాలే. అందరూ పటాలే ఆంటీ అంటారు.

పటాలే ఆంటీ పిల్లలందర్నీ పెద్ద హాల్లో వుంచి కొన్ని ఆట వస్తువులు, బిస్కట్లు పడేసి లోపలికి వెళ్ళి శుభ్రంగా నేలమీదే ఒక దుప్పటి వేసుకుని పడుకొని గుర్రపెట్టి నిద్రపోతోంది.

ఇక పిల్లలందరూ గోల. నవ్వులు, ఏడ్పులు, ఆటలు ఒకరు పుచ్చుకున్న బొమ్మను ఒకరు లాక్కోడం, ఒకరి చేతిలో బిస్కట్ మరొకరు కిందపారయేడం. పడటం . లేవటం నానా హంగామా చేస్తున్నారు.

పిచిపిల్ల దాని దారిన అది ఏదో నవల చదువుకుంటోంది. డ్రాయర్లు తడిచిపోతున్నా, చిమిడితో ముక్కూ, నోరూ ఏకం అవుతున్నా ఎవరూ పట్టించుకోవటంలేదు.

పటాలే పిల్లల్ని ఎంత బాగా చూస్తుందో అని ప్రశాంతి ఎంతో మెచ్చుకునేది.

ఇంతలో బాబిగాడి జుట్టు పట్టుకుని ఒక ఆకతాయి కిందపడేసి ఈడుస్తున్నాడు.

సుందరమ్మగారు బాబీని వాడి పంజానుంచి విడిపించింది.

నలుగురు చిన్న పిల్లలు పాలకోసం ఏడుస్తున్నారు పనిపిల్లకు చెపితే ఎవరి బాటిల్ వాళ్ళకు తెలును. వాళ్లో తీసుకు తాగుతారంది. వాళ్ళు కిందా మీద పోసుకుంటుంటే సరిగ్గా పట్టి మూతులు తుడిచింది సుందరమ్మగారు.


సాయంత్రం కావస్తుండగా అందరికీ డ్రెస్‌మార్చి పౌడర్ అద్ది తలలు దువ్వారు. పటాలే ఆంటీ, పని పిల్లా. బాగా చూడ్డంలోని రహస్యం సుందరమ్మగారికి అప్పుడు అర్థమయింది.

బాబిగాడితోపాటు సుందరమ్మ కూడా ఇంటికి వెళ్ళింది. పటాలేని చూసిన దగ్గర్నుంచి ఆమెకి తానుకూడా ఉద్యోగస్తుల పిల్లల్ని సాకే క్రెష్ నడిపితే బావుంటుందనిపించింది.

ఆలోచన వారం రోజుల్లోనే కార్యరూపంలోకి వచ్చింది.

ప్రశాంతి వాళ్ళ పక్కనేవున్న సింగిల్ రూమ్ అద్దెకు తీసుకుంది. బాబిగాడు, ప్రశాంతి ఫ్రెండ్స్ పిల్లలు అందరూ సుందరమ్మ గారి క్రెష్‌లో చేరారు. ఆమె ఇంత అని అడగలేదు. ఎవరేమిస్తే అదే అదే పుచ్చుకుంటానంది. భోజనం ప్రశాంతి వాళ్ళింట్లోనే చేస్తున్నా అంతకుమించిన సాయం వాళ్ళకు చేస్తూనే వుంది. బీదవాళ్ళుకూడా వాళ్ళ పిల్లల్ని ఇక్కడ దింపసాగారు. అన్ని మతాలు, అన్ని భాషలూ ఉన్న పిల్లలందరిదీ ఒకే భాష మౌనభాష. వారికి మమ్మ, డాడీ తప్ప మాటలురావు. కొందరికి అవీ రావు. ఉయ్యాలలోని బిడ్డలే.

ఈ పసి బిడ్డలుతల్లి ఒళ్ళో పెరగక ఇలా క్రెషెల పాలవడం చూస్తే సుందరమ్మగారి గుండె






అల్లుడు

"ఇల్లరికం అల్లుడు కావాలంటున్నార్ట? ఆస్తి అంత ఎక్కువుందా మీకు?"

"పనెక్కువలేండీ... అందుకు"

"???"

—శ్రీకొండ (ఎర్రబోడు)

నీరు కారిపోయేది. ఆమె మాతృ హృదయంలోని ప్రేమ పొంగులు వారి వారందరినీ ముంచి వేసేది. వారందరూ తన బిడ్డలు, వారికి చిన్న దెబ్బ తగిలితే ఆమె హృదయం కలుక్కుమనేది. అందరి ఆకలీ ఆమెకు తెలుసు. ఏ సమయానికి ఏది పెట్టాలో ఎవరికి ఏ అవసరం వస్తుందో ఆ పనులన్నీ ఒక వ్రతంలా చేస్తుంది. ఇందరు దేవుళ్ళకి సేవచేస్తే అదృష్టం తనకు దక్కినందుకు ఆనందంతో తబ్బిబ్బు అయ్యేది. సాయంత్రం ఎవరి పిల్లల్ని వాళ్ళు తీసుకుపోతుంటే పక్షులన్నీ ఎగిరిపోయిన మోడు చెట్టులాగా కళావిహీనంగా కూలబడేది. అవును ఏదీ శాశ్వతం కాదు. ప్రేమ శాశ్వతమా? ఆపేక్ష శాశ్వతమా, ఆనందం శాశ్వతమా దీనిని బట్టే ఈ ప్రేమ, ఆపేక్ష, ఆనందం కల్గుతున్నాయో, అవి లేకపోతే ఈ భావాలూ వుండవు. ఇది ప్రకృతి. ఏదీ నిలకడగా వుండదు. శాశ్వతమైది ఏదో దాన్నే పట్టుకోవాలి. పట్టు చిక్కాక మరి వదలకూడదు. ఇలా తనలో తాను తర్కించుకునేది.

రమేష్‌కి కూడా సుందరమ్మగారి సహృదయం అర్థమైంది. ఆమెపట్ల గౌరవభావం పెరిగింది. ప్రశాంతికన్నా ముందు వస్తే పిల్లలు దగ్గరికి వచ్చి వాళ్ళతో ఆడుకోవడం అతనికి సరదా అయింది.

అందరిలోకి 'రమ్మా' అనే పిల్లవాడంటే అతనికెంతో ముద్దు. పచ్చగా బొద్దుగా ముచ్చటగా వుంటాడు. ఎర్రగా లక్కపిడతాలావుండే వాడి బోసినోటి నవ్వులు రమేష్‌కి ఎంతో యిష్టం వాడికి పదినెలలుంటాయి. ఇప్పుడిప్పుడే పడుతూ లేస్తూ నడవడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

మరొకబాబు డేవిడ్. వాడు నల్లగా వుంటాడు. అయినా ముద్దుగా ఏక్టివ్‌గా వుంటాడు.

రమేష్‌కి సుందరమ్మగారిని చూస్తే ఆశ్చర్యంగా వుంటుంది. ఈవిడ ఇంతమంది పిల్లల్ని ఇంత ప్రేమగా ఎలా చూడగల్గుతోంది అనుకుంటాడు.

"ఆమె అలా పిల్లలతో ఆడుతూ పాడుతూ వాళ్ళ ఆలనా పాలనా చూస్తూవుంటే నాకేమనిపిస్తుందో తెలుసా? రంగురంగుల పూలతోటలో సంచరిస్తూ వున్న రుషిపత్ని లోపాముద్రలాగా అన్పిస్తుంది'' అంటుంది ప్రశాంతి.

"ఆ... ఆ... లోపాముద్రనీ రాజముద్రని నువ్వు ఎన్ని జన్మలనుంచీ ఎ. రుగున్నావో'' అంటాడు రమేష్.

మీకీ సంగతి తెలుసా పిన్నిగారు ఏదో సాధనలో వుందని నా అనుమానం. "ఆ సాధనే కోడలు సాధింపు తప్పించుకునే సాధన''.

"అది కాదండీ ఆమె చాలా తక్కువగా మాట్లాడుతుంది. ఒకమాటు ఏదో లోకంలో ఉన్నట్లు వుంటుంది. అస్తమానం రామనామ జపం చేస్తుంది. సరేలే ఇక ఆవిడ భజన మాను. భోజనం పెట్టు'' రమేష్ ప్రశాంతిని పొగడనీదు.

దేశాన్నంతా కల్లోల పరచిన మతరాక్షసి బొంబాయిలో మరింత స్వైర విహారం చేసింది. కర్ఫ్యూలు, కన్పిస్తే కాల్చివేయడాలు అమలు జరుగుతున్నాయి. జనం ప్రతిక్షణం ఒక యుగంగా భయం భయంగా బ్రతుకును బరువుగా వెళ్ళవారుస్తున్నారు. ఎన్నో అవస్థలు. ఎన్నో ఇబ్బందులు, ఎన్నో కష్టాలు. ఏ క్షణాన ఏ అవసరంవచ్చినా తీరేదారి లేదు.

ఖాళీగావుండి ప్రతి ఒక్కరికీ ఏదో ఆవేశం. నలుగురు కలిస్తే అదే సంభాషణ. వారిది తప్పా? వీరిది తప్పా? సమర్థిస్తూ వ్యతిరేకిస్తూ ఆత్మీయులుగా అన్నదమ్ములలాగా బ్రతికే ఒక వీధివారిలోనే భేదాభిప్రాయలు వచ్చేసాయి. ఆవేశకావేషాలు పెరిగిపోయాయి. అంతకుముందు భాయి భాయి అనుకున్న ఆ నోళ్లు అందుకు వ్యతిరేకంగా పలవరిస్తున్నాయి. రమేష్‌లో ఎన్నడూ లేని ఆవేశం కదం తొక్కడం చూసి సుందరమ్మగారు అంది.

"నాయనా మతమంటే మట్టే, సిమెంటూ, ఇటుకా కాదు. ఒక కట్టడం కానే కాదు. సమాజంలో మనిషి మనుగడకి ఒక మార్గం మాత్రమే సుమా'' అంది.

రమేష్‌కి ఆ భావం నచ్చలేదు.

"ఏమండీ అస్తమానం రామ రామా అంటూ వుంటారు. మీరే ఇలా మాట్లాడవే ఎలా'' అన్నాడు.

"నా రాముదుకూడా మట్టే, సిమెంటు, ఇటుకలతో కట్టిన ఒక కట్టడంలో లేనే లేదు. అపలలా ఒక్క క్షణం కూడా వుండదు. ఆయనని ఒకచోటకి



### అయ్యో

"ఏమిటే? మీ ఆయన చిక్కుడు కాయలు కోయటం కోసం పందిరెక్కి కిందపడితే కాళ్ళూ చేతులూ విరిగాయా? అయ్యో! మరి నువ్వేం చేశావే?''

"నేనే కష్టపడి నిచ్చెన వేసుకుని, ఎక్కి కోసుకున్నానే పిన్నీ—!''

"???''

—పి.సీతారామిరెడ్డి
(నాగినేనిప్రోలు)

బంధించే శక్తి ఇంతవరకూ పుట్ట లేదు. అంతెందుకు గాలిని కట్ట గలవా. నీటిని బంధించగలవా, నిప్పును మూటగట్టగలవా? పంచభూతాలలో దేనినీ నీవు బంధించలేవుగానీ ఈ పంచభూతాలనూ సృష్టించిన విశాల విశ్వ సృష్టికర్తను మాత్రం నాల్గు గోడలమధ్య బంధిస్తావా?''

"మరి ఈ దేవాలయాలెందుకు మసీదులెందుకు? అక్కడ దేవుడు లేడా?''

'!ఎందుకుండడు తప్పకుండా ఉంటాడు. అక్కడా ఇక్కడా ఎక్కడా వుంటాడు. నీలో నాలో అతనిలో ఆమెలో అందిరో వుంటాడు. అందరిలో వున్న అద్వైతం ఒక్కటే. పేరులే వేరు. మిఠాయిలు ఎన్నో రకాలు అన్నిటిలో వుండే పంచదార ఒక్కటే.

ఆమె ఇన్ని మాటలు ఎప్పుడూ మాట్లాడదు. ఈనాటి మాటలు వింటుంటే ఆవిడపట్ల వున్న గౌరవం మరింత పెరిగింది ప్రశాంతికి.

రమేష్ వెళ్ళిపోయాడు "ఉన్నాడంటుంది... లేడంటుంది ఇదో చాదస్తం'' అనుకుంటూ...

పక్కవీధిలో అగ్నిజ్వాలలు ఆకాశానికి అంటుతున్నాయి. సుందరమ్మగారికి ఏదో అనుమానం వచ్చింది. ఒక్క పరుగుతీసింది. "పిన్నిగారూ వెళ్ళకండి. కర్ఫ్యూ... ఫైరింగ్ కూడా జరుగుతున్నట్లుంది'' ప్రశాంతి మాటలు ఆమె చెవిన పడలేదు.


ఆ ఇంట్లోంచి ఈ ఇంట్లోంచి గబగబా వెళ్ళిపోయింది. మండుతున్న ఇంటివంక చూసింది. లోపల మంటలు. బయట తలుపులు గడియలు వేశారు. ఇంత కిరాతకమా? ఇది మనుషులు చేసే పనేనా... సజీవ దహనలు చేయమని ఏ మతంలో రాసివుంది. అనుకుంటూ ఏడుస్తూ తిడుతూ గబగబా గొళ్ళాలు తీసేసింది.

అలా చెయ్యకుండా ఆపేందుకు ముష్కరులెందరో ప్రయత్నం చేశారు. బలవంతంగా ఈడ్చేశారు. ఆమెకు ఎక్కడలేని శక్త వచ్చింది. వాళ్ళందర్నీ విడిపించుకుని మండే గదుల్లోకి పరుగులు తీసింది.

## సినీ— దూరదృష్టి



నా గ్లామర్‌ను దెబ్బ తీయడానికి కొందరు కావాలని నాకు పెళ్ళి అయిందని గాసిప్స్ పుట్టించారు. ఆ కారణంగా నాకు కొన్ని సినిమా ఛాన్సులు మిస్ అయిన మాట నిజం అంటోంది దివ్యవాణి.. టాలెంట్ కన్నా పదిమందిని ఆకట్టుకోవడమే సినీ దూరదృష్టి అన్న సత్యం దివ్యవాణి కి తెలియాలి కదా!



# ఆవహించే భూతపిశాచాలు

భూతపిశాచాల పేర్లు చెబితే చాలామంది భయపడతారు.

భూతపిశాచాల కథలు మాత్రం ఎంతో ఉత్సాహంగా, ఆసక్తిగా వింటారు పిల్లలు కూడా!

భూతం అంటే నాకు తెలిసినంతవరకు అర్థం— ఇదివరకటిది, పెద్దది అని, కాబట్టి అది ఇన్ఫినిట్ క్వాంటిటీలాగ అర్థం చేసుకోవచ్చేమో! మరి, భూతం అంటే భయం ఎందుకు? ఏమో! బహుశా అదంటే మనకివున్న కొన్ని ఊహలవల్ల అయుంటుంది!

తోనే అయిందని చదివాను. అంటే, అవి మంచిచేస్తాయని అనుకోవాల్సి వస్తుంది.

అందరిలాగే దేశాన్ని కూడా యీ దయ్యాలు, భూతాలు, బ్రహ్మరాక్షసులు ఆవరిస్తాయనడంలో తప్పులేదు. పెద్ద పెద్ద దేశాల్ని ఒక్కటిగాక, రెండు, మూడు కూడా పట్టుకోటం మామూలు

అమెరికాని కాస్ట్రోదయ్యం, గడ్డాఫీ భూతం, సద్దాం పిశాచం వంతులు వేసుకుని పట్టుకుంటున్నాయి. ఇవి కొత్తవి. గతంలో కృశ్చేవ్ భూతం, చైనా పిశాచం ఓ ఆట ఆడించాయి అమెరికాని



ఇహ పిశాచానికి వద్దాం. దీనికి భూతంలాగ పెద్దసైజులాంటి ఎట్రిబ్యూట్స్ చెప్పలేం. కొందరు 'గాలి' అంటారు. ఇది తన ఉనికిని శబ్దాలద్వారా మనిషి మస్తిష్కంలోకి తెలియచేస్తుంది. కర్ణపిశాచి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

మరి దయ్యం, బ్రహ్మరాక్షసి ... అంటే ఏమిటి? భూతానికి దయ్యం మరో పేరు అయుండాలి. బ్రహ్మరాక్షసి భూతం దయ్యం కోవకే చెందిందిగాని కాస్త మంచిది. ఎందుకంటే, రామచరిత మానస్ రాసిన తులసీదాసుకి హనుమాన్సాక్షాత్కారం ఒక బ్రహ్మరాక్షసి సహాయం

. ఇంగ్లండ్‌కి ఐర్లెండ్ పిశాచం ఉండనే ఉంది... ఈ ఫారిన్ గొడవ ఎందుకంటారేమో? ఏదైనా ఫారిన్ విషయం లేకపోతే విషయం రక్తికట్టదు.

'విదేశీ' ఆపేసి, 'దేసీ'కి వద్దాం. మన దేశం చాలా గొప్పదేశం. అతి ప్రాచీన సంస్కృతిగల దేశం. అందుకే మన దేశాన్ని గొప్ప గొప్ప భూతాలు అలెగ్జాండర్ భూతం, ఘజనీ పిశాచం, మొఘల్, బ్రిటిష్ పిశాచాలు పట్టుకుని పిప్పిపిప్పి చేసి వదిలేశాయి. అవి గతం.

యీ దేశాన్ని ఏలే నాయకుల్ని పట్టుకుంటున్నాయి విచిత్ర భూతాలు.

ఇప్పుడు నెహ్రూగారిని చైనా బ్రహ్మరాక్షసి పీడించింది. ఇందిరాగాంధీకి భూతం మాత్రమే పట్టింది — కుర్చీభూతం. ఇహ, మొరార్జీగార్ని ఏ భూతం పట్టలేదు. అందుకే యింకా బ్రతికి ఉన్నాడు. వి.పి.సింగ్‌కి మండల్ పిశాచం గట్టిగా పట్టింది. అది రెండేళ్ళకీ, మూడేళ్ళకీ ఓసారి భలే ఆడిస్తోంది! చంద్రశేఖర్‌కి చరణ్ దయ్యం పట్టింది కాని త్వరలో ఒదిలించుకున్నాడు. పి.వి.నరసింహారావు గార్ని సెక్యులర్ బ్రహ్మరాక్షసి పట్టి భలే ఆడిస్తోంది. ఈ భూతానికి కాషాయి గుడ్డలు కూడా ఉన్నాయని ఆయనే స్వయంగా అంజనంవేసి కనుక్కున్నాడట! అర్జున్‌సింగ్‌కి పట్నా భూతం.

ఇహపోతే రాజకీయ నాయకులకేకాక క్రికెట్ వాళ్ళకూడా యీ దయ్యాల, పిశాచాల బాధ ఉన్నదని మొన్నమొన్ననే ఓ రిటైరైన క్రికెట్టాయన చెప్పాడు. వీళ్ళదో విచిత్రమైన కథ. కొందరికి భూతాలు, పిశాచాలు పడితే, కొందరికి విచిత్రమైన కలలువస్తాయట! వివియన్ రిచర్డ్స్, మియాందాద్, క్రో, లాంబ్. వీళ్ళందరికీ ఇండియాతో ఆడేటప్పుడు మనిందర్ భూతం ఆవరించేదట. అసలు ప్రపంచంలో అందరు ఓపెనర్లకీ కపిల్ పిశాచం ఆవహిస్తుందట.

చిత్రం ఏమిటంటే, వాళ్ళు ఓపెనింగ్ బౌలర్లయినాసరే, ఒక రోజు మ్యాచుల్లో వాళ్ళు చివరి పది ఓవర్లు చేసేటప్పుడు..

. ఇటీవల బోర్డర్‌కి గవాస్కర్ భూతంట! కలయిట!! రవిశాస్త్రికి కెప్టెన్ కలలు. ఇండియన్ సెలక్టర్లకి శాస్త్రి పిశాచం. ఇలా... ఇలా... ఇలా... ఏదేమైనా భారత మాత అనండి మేరా మహాన్ భారత్ అనండి... వీళ్ళ చేతుల్లో చిక్కుకుపోయింది! ఓటు, డబ్బు చివరికి జీరోగా చెలామణి ఔతోంది. హేరామ్!

—ఎ.శారద

(షిమోగా) *

తలుపు తీయడంతోనే లోపల్నించి మండే మనుషులు బయటికొచ్చి దొర్లారు. ఆక్రందనలు, ఏడ్పులు. ఆమెనికూడా మంటలు చుట్టుకున్నాయి. కానీ ఆమె అనుకున్నది సాధించింది. ''రమ్మా'', 'డేవిడ్'లని బయటికి తీసుకు రాగల్గింది. వాళ్ళు ఆమె పిల్లలు. మిగిలిన పిల్లలకోసం పరుగులెత్తుతుంటే చేతిలో నాటు బాంబులతో రమేష్ కన్పించాడు. అతనిలాంటి మరెందరో?

జరగవలసినందతా జరిగిపోయింది. రమ్మా, డేవిడ్ తల్లితండ్రి లేనివారై పోయారు. రమ్మా అసలు పేరు రెహమాన్ అని తెలుసుకున్న రమేష్ ఆశ్చర్యపోయాడు. ఈ పసికందులు ఎలా బ్రతికారో ఆశ్చర్యమనుకొంటే అలాంటి పిల్లల్ని మరి నలుగుర్ని తన రక్షణలోకి తెచ్చుకుంది సుందరమ్మగారు.

రమేష్‌ని పోలీసులు అరెస్టు చేశారు. ప్రశాంతి గోలుగోలున ఏడ్చింది. ఆమెతోపాటు బాబిగాడు కూడా ఏడుస్తుంటే సుందరమ్మగారు ఓదార్చింది.

రమేష్‌లో ఎంతో పశ్చాత్తాపం కలిగింది. తల్లితండ్రులు లేని ఆ పిల్లలను చూస్తుంటే తనమీద తనకి ఎంతో అసహ్యం కలుగుతోంది.

''ఛీ. తనను ఉరేసినా కాల్చినా పాపం పరిహారం కాదు'' అనుకున్నాడు.

రమేష్ పోలీసులతో వెడుతూ బాబిగాడి వంక చూశాడు. నవనాడులూ క్రుంగిపోతున్నాయి. తనకు యావజ్జీవ కారాగార శిక్ష పడుతుందో, ఉరిశిక్షపడుతుందో ఏది పడినా తక్కువే కానీ తన ఒక్కగానొక్క కొడుకు బాగోగులు ప్రశాంతి చూడగలదా? సుందరమ్మగారి చల్లని చూపులతో ఆ పిల్లలు పెద్దవాళ్ళు కాగల్గుతారా వాళ్ళకి తిండీ తిప్పలూ బట్టలూ... చదువు...

''రమేష్ వీళ్ళ గురించి ఆలోచించకు. మనల్ని పోషించేది కేవలం ఆహారమే కాదు. ప్రేమ కూడా. ఆ ప్రేమని నేను వీళ్ళకి పుష్కలంగా పంచి సిపుగా సమాజానికి ఆరోగ్యకరమైన బిడ్డలుగా పెంచి సమర్పించుకుంటాను. ఇలాంటి వారింకెందరున్నా నేను వారిని స్వంత తల్లిలాగా పెంచుకుంటాను. భగవంతుడు నన్ను కుటుంబ పరిధినుంచి తప్పించి పరిధిలేని ఈ విశాల ప్రపంచంలోకి ఎందుకువదేశాడో ఇప్పుడు అర్థం అయింది. ఇంకొక్క మాట విను మీ ఫోటో ఆల్బం చూశాక నాకు తెలిసింది. మీ చెల్లెలు నీరజ నా కోడలే. ప్రేమ పెళ్ళి చేసుకున్నందుకు మీ వాళ్ళెవరూ నాకు తెలీదు. ఆమె గయ్యాళి అత్తను నేనే అంది. *




## దటీజ్ అక్కినేని

రకరకాల తిండి ఖర్చులు నిర్మాతలనెత్తిన రుద్దే నటులున్న ఈ రోజుల్లో షూటింగ్స్‌లో ఏదైనా తినవలసి వస్తే స్టార్ హోటల్‌నుండి ఫుడ్ తెచ్చిన వారిని చూసి ''ఆయిల్ లేకుండా బాయిల్ చేసిన పచ్చి కూరగాయల్నే తింటాను నేను'' అంటూ ఇంటినుండి తెప్పించుకుంటారు అక్కినేని. దటీజ్ రియల్ నటసమ్రాట్!